RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

బూర నగేష్ గౌడ్
ఎడిటర్


మండలాలవారీగా
విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత
ఐడి కార్డు, ట్యాగ్, లోగో, వెహికల్ స్టిక్కర్స్ ఇవ్వబడును
ఆసక్తి, అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు
94419 74025
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

www.nityamnigha.com
RNI. TGTEL/25/A1665

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

NITYAM NIGHA TELUGU DAILY
మూసివేయలేని కన్ను - నిత్యం నిఘా

Published From : Warangal
Circulated at : Telangana All Districts



వరంగల్ | సంపుటి 2 | సంచిక 90 | ఎడిటర్ - బూర నగేష్ గౌడ్ | గురువారం | 01.10.2026 | పేజీలు : 8

‘గజ్వేల్ గడీ’ తర్వాత.. ఇప్పుడు

‘సిరిసిల్ల గడీ’ని కూలుస్తాం..

- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

- కేటీఆర్‌పై సీఎం రేవంత్ తీవ్ర విమర్శలు
- సిరిసిల్లకు రూ.1,500 కోట్ల కేటాయింపు
- కాంగ్రెస్ నేతకు మంత్రి పదవి హామీ
- బతుకమ్మ చీరలపై కమీషన్ల ఆరోపణలు
- దళితుల అంశంలో బీఆర్ఎస్‌పై విమర్శలు

నిత్యంనిఘా, సిరిసిల్ల : సిరిసిల్లలో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీని కూల్చుతామని చెప్పి చేసి చూపించామని, ఇప్పుడు సిరిసిల్ల గడీని కూడా నేలమట్టం చేద్దామని సిరిసిల్ల ప్రజలకు పిలుపునిచ్చారు. కేటీఆర్‌పై వ్యక్తిగత వ్యాఖ్యలు చేస్తూ.. ‘పిల్లకాకికి ఏం తెలుసు ఉండేలు దెబ్బ’ అంటూ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తన విలువ ఏంటో ఫామ్‌హౌస్‌లో పడుకున్న వారి అయ్యను అడిగితే తెలుస్తుందని అన్నారు. గత రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయించామని సీఎం తెలిపారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడిని .....

2







కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ఖరారు..

- పట్టభద్రుల బరిలో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే: ఖర్గే ఆమోద ముద్ర
- హైదరాబాద్ స్థానానికి సామ రామ్మోహన్ రెడ్డి, వరంగల్ బరిలో సర్వోత్తమ్ రెడ్డి
- రేవంత్ సర్కార్ పనితీరుకు అసలైన పరీక్ష : పట్టభద్రుల పోరులో త్రిముఖ పోటీ?
- ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ సమస్యలే అజెండాగా ఎమ్మెల్సీ సమరం

2



మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..

వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

- వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ
- ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి
- ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ
- సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం

2

‘సర్’పై వివాదం వేళ..

ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం



- కొత్త ఓటర్లకు తల్లిదండ్రుల వివరాలు అక్కర్లేదు
- తాతలు, నానమ్మల వివరాలూ అవసరం లేదు
- సర్ పూర్తయిన చోట అదనపు డిక్లరేషన్ అవసరం లేదన్న ఈసీ
- సర్ కొనసాగుతున్న చోట పాత నిబంధనే
- ఫారం-6 ద్వారా కొనసాగనున్న నిరంతర నమోదు

2

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

- సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ

- రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం
- తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న
- రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ



2

భారత్‌లోని ప్రతి ముస్లిం పూర్వీకులు రాముడు, కృష్ణుడే..

రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు

- భారత్‌లోని ముస్లింలంతా మతం మారినవారేనన్న బాబా రాందేవ్
- రాముడు, కృష్ణుడు వారి పూర్వీకులేనని సంచలన వ్యాఖ్యలు
- ఒవైసీ వ్యాఖ్యలపై స్పందిస్తూ రాందేవ్ ఈ వ్యాఖ్యలు చేశారు
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను కూడా ఖండించిన యోగా గురు



2

పేరు మార్చినంత మాత్రాన సిద్ధాంతం, నాయకత్వం మారదు - కేటీఆర్



నిత్యంనిఘా, హైదరాబాద్ : పార్టీ పేరును టీఆర్ఎస్ నుంచి బీఆర్ఎస్‌గా మార్చినంత మాత్రాన తమ సిద్ధాంతం, ఆలోచనా విధానం, నాయకత్వం మారబోవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. "నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే నేను షారుఖ్ ఖాన్ అయిపోతానా?" అని ఆయన ప్రశ్నించారు. ఇండియా టుడే కాన్‌క్లేవ్‌లో మాట్లాడిన ఆయన, పార్టీ పేరు మార్పుపై వివరణ ఇచ్చారు. తెలుగు సినిమాలు పాన్-ఇండియా స్థాయిలో విజయం సాధిస్తున్నప్పుడు, తెలుగు గడ్డపై పుట్టిన రాజకీయ పార్టీ కూడా జాతీయ స్థాయిలో ఎందుకు విస్తరించకూడదని కేటీఆర్ అన్నారు. తెలంగాణలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించాలనే ఉద్దేశంతోనే పార్టీ పేరు మార్చామని తెలిపారు. రెండేళ్లలో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని, కాంగ్రెస్ పాలనపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఆయన జోస్యం చెప్పారు. తదుపరి సీఎం కేసీఆరేనని, తాను కాదని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ, కాంగ్రెస్‌లపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. మత ప్రాతిపదికన దేశాన్ని విభజించేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ప్రజలు పూజించే రాముడు, శివుడి మధ్య తేడాలు సృష్టించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఉద్యోగాల కల్పన, ఎన్నికల హామీల అమలు వంటి ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడమే ఈ రెండు జాతీయ పార్టీల విధానమని విమర్శించారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఎన్నికల సంఘం విశ్వసనీయతపై తీవ్రమైన సందేహాలు తలెత్తుతున్నాయని కేటీఆర్ అన్నారు. ఈసీ పనితీరుపై ఇటీవల ఓ జాతీయ మీడియా చేసిన పరిశోధనలో వెల్లడైన అంశాలు నిజమేనని చాలామంది నమ్ముతున్నారని, దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని, అయితే ప్రధాన ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ యువతతో కలిసి నడవడంలో విఫలమయ్యారని విమర్శించారు.

- తెలుగు గడ్డపై పుట్టిన పార్టీ జాతీయ స్థాయికి ఎందుకు విస్తరించకూడదన్న కేటీఆర్
- నా పేరు షారుఖ్ ఖాన్ అని పెట్టుకుంటే షారుఖ్ అవుతానా? అని ప్రశ్న
- తదుపరి సీఎం కేసీఆర్ అని ధీమా

గిల్ డబుల్ ధమాకా.. రోహిత్ హిట్ షో..

400+ టార్గెట్‌ను ఊదిపారేసిన భారత్



- వెస్టిండీస్‌పై భారత్ 8 వికెట్లతో ఘన విజయం
- గిల్ 223 పరుగులతో నాటౌట్
- 117 బంతుల్లో గిల్ డబుల్ సెంచరీ
- రోహిత్ 75 బంతుల్లో 101 పరుగులు
- 2-0తో భారత్ సిరీస్ కైవసం

వివరాలు 2 లో..

మోదీ-ట్రంప్ ఫోన్ కాల్..

వాణిజ్యం, రక్షణ, ఇంధనంపై కీలక చర్చలు

మొదటిపేజీ తరువాయి.. ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు. భారత్–అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్–అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా–యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్–అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

: సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్ రావు లేఖ

మొదటిపేజీ తరువాయి.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు. తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7–8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

భారత్‌లోని ప్రతి ముస్లిం పూర్వీకులు రాముడు, కృష్ణుడే..

- రాందేవ్ బాబా సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి.. యోగా గురు బాబా రాందేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలోని ముస్లింలందరూ మతం మారినవారేనని, శ్రీరాముడు, శ్రీకృష్ణులను తమ పూర్వీకులుగా గుర్తించాలని వ్యాఖ్యానించారు. బుధవారం మధురలో ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఏ రాజకీయ పార్టీ కూడా ముస్లింలకు స్వతంత్ర రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని ఆశించడం లేదని, వారిని కేవలం ఓటు బ్యాంకుగానే చూస్తున్నాయంటూ మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన వ్యాఖ్యలపై రాందేవ్ స్పందించారు. "మన ప్రాచీన రుషులు, శ్రీరామకృష్ణులు తమ పూర్వీకులేనని ముస్లిం సోదరులందరూ గుర్తించాలి. తమ మూలాలతో అనుసంధానమైతే వారు ఎన్నటికీ బలహీనంగా భావించరు" అని రాందేవ్ పేర్కొన్నారు. హిందూ–ముస్లింలు ఐక్యంగా ఉంటేనే దేశం మరింత బలపడుతుందని అభిప్రాయపడ్డారు. ఇదే తరహా వ్యాఖ్యలను గతంలో బీజేపీ మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ, ఉత్తరప్రదేశ్ మంత్రి ఆనంద్ స్వరూప్ శుక్లా కూడా చేసిన సందర్భాలు ఉన్నాయి.

రేవంత్ వ్యాఖ్యలపైనా స్పందన

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన 'శివుడు పేదల దేవుడు, రాముడు ధనికుల దేవుడు' అనే వ్యాఖ్యలపై కూడా రాందేవ్ స్పందించారు. సనాతన ధర్మంలో కులం, వర్గం పేరుతో కొందరు విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. రాముడు, కృష్ణుడు, శివుడు, హనుమంతుడు అందరూ ఒక్కటేనని, దేవుడి పేరుతో గందరగోళం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు.

'గజ్వేల్ గడీ' తర్వాత.. ఇప్పుడు 'సిరిసిల్ల గడీ'ని కూలుస్తాం..

- రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి.. భవిష్యత్తులో మంత్రిని చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్‌లో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఇస్తున్నామని చెబుతూ.. తాను సీఎం అయిన తర్వాత సీతక్క వంటి సామాన్యులకు మంత్రి పదవులు దక్కాయని పేర్కొన్నారు.

బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లే

బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని సీఎం విమర్శించారు. టీవీలు, పేపర్లు, స్టార్ హోటళ్లు, ఫామ్‌హౌస్‌లు మాత్రమే సంపాదించుకున్నారని ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్‌ను ఇప్పటివరకు ఎందుకు పూర్తి చేయలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు దక్కించుకుని కమీషన్లు తీసుకున్నారని, చివరకు బతుకమ్మ చీరల తయారీలోనూ కమీషన్లు తీసుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 'పుట్టింటి సారె' పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని తెలిపారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో కొనసాగిస్తున్నామని చెప్పారు.

దళితులపై చిన్నచూపా?

అసెంబ్లీలో స్పీకర్‌ను దూషించి అవమానించిన ఘనత బీఆర్ఎస్ నాయకులదేనని రేవంత్ రెడ్డి విమర్శించారు. ఎర్రవల్లిలో దళితులు డప్పు కొడితే ఆ ప్రాంతాన్ని పసుపు నీళ్లతో కడిగి అణగదొక్కారని ఆరోపించారు. దళితులంటే బీఆర్ఎస్‌కు అంత చిన్నచూపా అని ప్రశ్నించారు.

ఎర్రవల్లి భూముల ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావుల అక్రమాస్తులపై లెక్కలు తేలుస్తున్నామని సీఎం అన్నారు. 'ఎట్ హోమ్', 'దక్కన్ స్టార్ హోటల్స్' పేరుతో ఉన్న ఆస్తులు వారి పేర్లకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అసెంబ్లీలో సమయం లేక కొన్ని విషయాలు చెప్పలేకపోయామని, త్వరలో 'పార్ట్-2'లో అన్ని వివరాలు బయటపెడతామని ప్రకటించారు.

కాంగ్రెస్ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులు ఖరారు..

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో త్వరలో జరగనున్న శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గాల ఎన్నికలకు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఖరారు అయ్యారు. వారి పేర్లను అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదించారు. ఈ మేరకు అభ్యర్థుల తుది జాబితాను ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విడుదల చేశారు. రంగారెడ్డి–హైదరాబాద్–మహబూబ్‌నగర్ పట్టభద్రుల నియోజకవర్గం నుంచి సామా రామ్మోహన్ రెడ్డి బరిలోకి దిగుతున్నారు. నల్గొండ–ఖమ్మం–వరంగల్ పట్టభద్రుల స్థానానికి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని పార్టీ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ ఇద్దరు నాయకులకు క్షేత్రస్థాయిలో ఉన్న పట్టు, విద్యార్థి దశ నుంచి పార్టీ పట్ల ఉన్న నిబద్ధతను పరిగణనలోకి తీసుకుని వారి అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. సామాజిక సమీకరణాలు, అభ్యర్థుల నేపథ్యాన్ని పరిశీలించి వారిని ఎంపిక చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణలో నిరుద్యోగుల సమస్యలు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతోండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రభుత్వ పనితీరు, ప్రజల్లో ఉన్న విశ్వసనీయతకు ఒక రకంగా ఇది రేవంత్ సర్కార్ కు పరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇతర పీసీసీ ముఖ్య నేతల అభిప్రాయాల ఆధారంగానే ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. మహబూబ్ నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ స్థానంలో పట్టణ ఓటర్లు, ఐటీ నిపుణులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల ప్రభావం అధికంగా ఉంటుంది. ఇక్కడ యువతలో మంచి గుర్తింపు ఉన్న సామ రామ్మోహన్ రెడ్డిని నిలబెట్టడం ద్వారా సానుకూల ఫలితాలు సాధించవచ్చని కాంగ్రెస్ గట్టి నమ్మకంతో ఉంది. ఉద్యమాలకు కేరాఫ్ అయిన నల్గొండ–ఖమ్మం–వరంగల్ నియోజకవర్గంలో విద్యావంతుల ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. ఇక్కడ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అభ్యర్థిత్వం పార్టీ గెలుపుకు దోహదపడుతుందని స్థానిక నేతలు అంచనా వేస్తున్నారు. ఈ రెండు స్థానాల్లోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ కూడా బలమైన అభ్యర్థులను రంగంలోకి దించేందుకు సిద్ధమవుతుండటంతో పోటీ త్రిముఖంగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ, నిరుద్యోగ సమస్యలు, గ్రూప్స్ పరీక్షల నిర్వహణ, విద్యా రంగానికి కేటాయింపులు వంటి అంశాలు ఈ ఎన్నికల ప్రచారంలో ప్రధాన చర్చనీయాంశాలు కానున్నాయి.

'సర్'పై వివాదం వేళ.. ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక మార్పు చేసింది. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ' (సర్) పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇక తల్లిదండ్రులు, తాతలు, నానమ్మల ఓటరు జాబితా వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ మేరకు ఫారం–6లో మార్పులు చేసింది. ఇప్పటివరకు కొత్త ఓటరు పేరు ఓటర్ల జాబితాలో చేర్చేందుకు సాధారణ ఫారం–6 సరిపోయేది. అయితే 'సర్' ప్రక్రియ సమయంలో ఫారం–6తో పాటు అదనపు డిక్లరేషన్ తీసుకున్నారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాతో తమ కుటుంబానికి ఉన్న సంబంధాన్ని నిర్ధారించేందుకు తల్లిదండ్రులు లేదా తాతల వివరాలు ఇవ్వాలని అందులో కోరారు. 'సర్' పూర్తయిన రాష్ట్రాల్లో ఇప్పుడు ఈ అదనపు డిక్లరేషన్ అవసరం ఉండదు. బిహార్, పశ్చిమ బెంగాల్ సహా 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో సర్ పూర్తయిందని ఈసీ తెలిపింది. సర్ సమయంలో పేరు జాబితాలో లేని వారు, అలాగే కొత్తగా ఓటు హక్కు పొందిన యువత, తొలిసారి ఓటు వేయబోయే వారు నిరంతర అప్‌డేషన్ ప్రక్రియలో పేర్లు నమోదు చేసుకోవచ్చు. అయితే 'సర్' ఇంకా కొనసాగుతున్న రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మాత్రం ఈ నిబంధన కొనసాగుతుంది. అక్కడ కొత్త ఓటర్లు ఫారం–6తో పాటు 'సర్'కు సంబంధించిన డిక్లరేషన్ సమర్పించాల్సి ఉంటుంది. గత ఓటర్ల జాబితాతో తమ సంబంధాన్ని చూపించే వివరాలను కూడా ఇవ్వాలి. ఫారం–6లో మార్పులపై ఈసీలో విభేదాలు ఉన్నట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో ఈ నిర్ణయం ప్రాధాన్యం సంతరించుకుంది. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అదనపు డిక్లరేషన్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఫారం–6, 'సర్'కు సంబంధించిన నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఏకగ్రీవ నిర్ణయాలేనని ఈసీ స్పష్టం చేసింది. సెప్టెంబర్ 26న విడుదల చేసిన వివరణలో సర్ డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని ఈసీ పేర్కొంది. సర్ పూర్తయిన ప్రాంతాల్లో, అలాగే ఇంకా ప్రారంభం కాని ప్రాంతాల్లో అదనపు డిక్లరేషన్ అవసరం లేదని తెలిపింది. తాజా మార్పుతో సర్ పూర్తయిన రాష్ట్రాల్లో కొత్త ఓటర్లు ఇక సాధారణ ఫారం–6 ద్వారానే నమోదు చేసుకోవచ్చు. అదనంగా కుటుంబానికి సంబంధించిన పాత ఓటర్ల జాబితా వివరాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదు.

గిల్ డబుల్ ధమాకా.. రోహిత్ హిట్ షో..

400+ టార్గెట్‌ను ఊదిపారేసిన భారత్

మొదటిపేజీ తరువాయి.. వెస్టిండీస్ 405 పరుగులు చేసింది.. భారత్ ముందు 406 పరుగుల టార్గెట్ పెట్టింది.. కానీ టీమిండియా బ్యాటర్లు ఆ లక్ష్యాన్ని చూసి బెదరలేదు. బంతి బంతికీ ఆధిపత్యం చూపించారు. ఒకవైపు రోహిత్ శర్మ సెంచరీతో పునాది వేస్తే.. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ డబుల్ సెంచరీతో విధ్వంసం సృష్టించాడు. కోహ్లీ 29 పరుగులకే వెనుదిరిగినా.. రుతురాజ్ గైక్వాడ్ అండగా నిలవడంతో గిల్ చివరి వరకు నాటౌట్‌గా నిలిచి భారత్‌కు చారిత్రాత్మక విజయాన్ని అందించాడు. 43.3 ఓవర్లలో 406/2తో లక్ష్యాన్ని ఛేదించిన టీమిండియా 8 వికెట్ల తేడాతో గెలిచింది. దీంతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే మూడు వన్డేల సిరీస్‌ను 2–0తో కైవసం చేసుకుంది.

405కు సమాధానం 406.. అదీ 43.3 ఓవర్లలో!

టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్న భారత్‌కు వెస్టిండీస్ బ్యాటర్లు గట్టి సవాల్ విసిరారు. జాన్ క్యాంప్‌బెల్, షై హోప్, అమీర్ జాంగూ సెంచరీలతో చెలరేగడంతో విండీస్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 405 పరుగులు చేసింది. ఇది వన్డేల్లో వెస్టిండీస్‌కు అత్యధిక స్కోర్. భారత్‌పై కూడా వారి అత్యధిక వన్డే స్కోర్ ఇదే. కానీ 406 పరుగుల లక్ష్యం భారత్‌కు ఏమాత్రం భారంగా అనిపించలేదు. రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ మొదటి నుంచే విండీస్ బౌలర్లపై ఎదురుదాడి చేశారు. ఓపెనింగ్ జోడీ ఏకంగా 255 పరుగులు జోడించి భారీ ఛేదనకు బలమైన పునాది వేసింది.

హిట్‌మ్యాన్ సెంచరీ.. గిల్‌కు డబుల్ ట్రీట్!

రోహిత్ శర్మ 75 బంతుల్లో 101 పరుగులు చేశాడు. 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అదరగొట్టిన రోహిత్.. వన్డేల్లో తన 35వ సెంచరీని నమోదు చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లోనే 12 వేల వన్డే పరుగుల మైలురాయిని కూడా అందుకున్నాడు. ఈ ఘనత సాధించిన మూడో భారత బ్యాటర్‌గా సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ సరసన నిలిచాడు.

రోహిత్ ఔటైన తర్వాత గిల్ తన జోరును మరింత పెంచాడు. 133 బంతుల్లో 223 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 26 ఫోర్లు, 8 సిక్సర్లు ఉన్నాయి. 117 బంతుల్లోనే డబుల్ సెంచరీ పూర్తి చేసిన గిల్.. వన్డే చరిత్రలో అత్యంత వేగంగా 200 పరుగులు చేసిన బ్యాటర్‌గా రికార్డు సృష్టించాడు.

కోహ్లీ నిరాశ.. గైక్వాడ్ అండ

రోహిత్ ఔటైన తర్వాత విరాట్ కోహ్లీ క్రీజులోకి వచ్చాడు. అయితే తొలి వన్డేలో సెంచరీతో అదరగొట్టిన కోహ్లీ ఈసారి 29 పరుగులకే వెనుదిరిగాడు. దీంతో భారత్‌కు చిన్న ఎదురుదెబ్బ తగిలినప్పటికీ గిల్‌పై దాని ప్రభావం పడలేదు.

కోహ్లీ తర్వాత వచ్చిన రుతురాజ్ గైక్వాడ్ బాధ్యతగా ఆడాడు. గిల్‌తో కలిసి మ్యాచ్‌ను ముగించాడు. గైక్వాడ్ 37 బంతుల్లో 31 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. మరోవైపు గిల్ చివరి వరకు అజేయంగా నిలిచి 223 పరుగులతో భారత చరిత్రాత్మక విజయానికి హీరోగా మారాడు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక


ప్రజలే నా బలం.. పనితీరే నా గుర్తింపు

- రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సవాళ్లు.. వెనక్కి తగ్గలేదు
- 13 ఏళ్ల డీసీసీ అధ్యక్ష పదవి నుంచి భూపాలపల్లి రాజకీయాల దాకా నా పనితీరే నా ఎదుగు దలకు కారణం..
- భూపాలపల్లే నా కుటుంబం

: గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి) :

రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల కోసం చేసిన పనులు, ఎదుర్కొన్న పోరాటాలే తన రాజకీయ ప్రస్థానానికి పునాది అని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో కుట్రలు ఎదురైనా వెనక్కి తగ్గలేదని, తన పనితీరే తన ఎదుగుదలకు కారణమైందని పేర్కొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గాన్ని తన కుటుంబంగా భావించి అభివృద్ధి కోసం పనిచేశానని, మరోసారి ప్రజల ఆశీర్వాదం లభిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. తెలంగాణ డిజిటల్ మీడియా ప్రతినిధులతో నిర్వహించిన చిట్‌చాట్‌లో గండ్ర వెంకటరమణారెడ్డి తన వ్యక్తిగత, రాజకీయ ప్రస్థానానికి సంబంధించిన పలు అంశాలను వెల్లడించారు.



విద్యార్థి దశ నుంచే ఉద్యమాల బాట

పరకాలలో పుట్టి, హనుమకొండలో పదో తరగతి వరకు చదివినట్లు గండ్ర తెలిపారు. హైదరాబాద్‌లో పాలిటెక్నిక్ విద్యను పూర్తి చేశానని, విద్యార్థి దశలోనే ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నానని చెప్పారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యలో మరిన్ని అవకాశాలు కల్పించాలనే డిమాండ్‌తో ఉద్యమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో తాను విద్యార్థి నాయకుడిగా పనిచేశానని, ఉద్యమాల కారణంగా విద్యా సంవత్సరాన్ని కూడా కోల్పోయినట్లు చెప్పారు.

1989 నుంచి పూర్తిస్థాయి రాజకీయాలు

1989 నుంచి పూర్తిస్థాయిలో రాజకీయాల్లో పనిచేశానని గండ్ర పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్‌లో జిల్లా స్థాయిలో పనిచేసిన తాను 2001లో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టానని, సుమారు 13 ఏళ్ల పాటు ఆ పదవిలో కొనసాగినట్లు తెలిపారు. పార్టీ కోసం నిరంతరం పనిచేశానని, ప్రజా సమస్యలపై పోరాటాలు





నిర్వహించామని చెప్పారు.

2004లో టీడీపీ నుంచి తనకు శాసనసభ టికెట్ ఆఫర్ వచ్చినప్పటికీ, అప్పటివరకు తాను ఆ పార్టీకి వ్యతిరేకంగా చేసిన పోరాటాల నేపథ్యంలో వెళ్లలేదని తెలిపారు. రాజకీయాల్లో తన ఎదుగుదలకు తన పనితీరు, ప్రజలతో ఉన్న సంబంధాలే కారణమని అన్నారు.

ఎమ్మెల్సీగా గెలుపు.. మంత్రి పదవి అవకాశాలు

2007లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీ చేసి విజయం సాధించిన విషయాన్ని గండ్ర గుర్తుచేశారు. ఆ సమయంలో తనకు వ్యతిరేకంగా రాజకీయ పరిణామాలు జరిగినప్పటికీ విజయం సాధించానన్నారు. 2011లో రెండుసార్లు మంత్రి పదవి అవకాశం వచ్చినప్పటికీ కొన్ని కారణాలతో దక్కలేదని తెలిపారు. అనంతరం 2012లో చీఫ్ విప్‌గా బాధ్యతలు చేపట్టానని చెప్పారు.

2019లో బీఆర్ఎస్‌లో చేరిక

2019లో అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో బీఆర్ఎస్‌లో చేరినట్లు గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. కేసీఆర్, కేటీఆర్‌లతో తనకు చాలాకాలంగా పరిచయం ఉందన్నారు. కేసీఆర్ పనితీరు, పరిపాలనా విధానంపై ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

భూపాలపల్లి అభివృద్ధే లక్ష్యం

భూపాలపల్లి నియోజకవర్గాన్ని తన కుటుంబంగా భావిస్తానని గండ్ర అన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా విద్యాసంస్థలు, వైద్య సదుపాయాలు, సింగరేణి కార్మికుల కోసం గృహాలు, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి పనులు, రహదారుల అభివృద్ధికి కృషి చేసినట్లు వివరించారు. ఇంకా పరిష్కరించాల్సిన కొన్ని ప్రధాన సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తనపై భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు చేస్తున్నారని, అవి రాజకీయ ఆరోపణలేనని గండ్ర పేర్కొన్నారు. భూముల పరిరక్షణ కోసం తానే న్యాయపోరాటం చేశానని చెప్పారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల్లో అసంతృప్తి ఉందని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రైతులు, మహిళలు, ఉద్యోగులు, ఇతర వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాల్లో ప్రస్తుతం గెలుపోటములకు పనితీరుతో సంబంధం లేకుండా పోతోందని అభిప్రాయపడ్డారు. తాను మరోసారి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజలను కలుస్తానని, గతంలో చేసిన అభివృద్ధి పనులతో పాటు ఇంకా చేయాల్సిన పనులను ప్రజల ముందుంచుతానని తెలిపారు.

గౌతమ్ రాజకీయ ప్రవేశంపై స్పందన

తన కుమారుడు గండ్ర గౌతమ్ రాజకీయాల్లోకి ఎప్పుడు వచ్చినా స్వాగతిస్తానని గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రాజకీయాల్లోకి రావాలా వద్దా అన్నది గౌతమ్ వ్యక్తిగత నిర్ణయమని, తనకు నచ్చిన సమయంలో ప్రజా జీవితంలోకి రావచ్చని చెప్పారు. యువత రాజకీయాల్లోకి రావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేయాలని ఆకాంక్షించారు.



నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

సుదీర్ఘ సేవలకు వీడ్కోలు.. ఇద్దరు పోలీసు సిబ్బంది పదవీ విరమణ

- **36 ఏళ్లకుపైగా పోలీస్ శాఖలో సేవలందించిన వడ్డెబోయిన కాశ సత్యనారాయణవిధినిబద్ధత, క్రమశిక్షణతో సేవలందించిన బోదబోయిన పురుషోత్తం**





ములుగు, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించి బుధవారం పదవీ విరమణ పొందిన వడ్డెబోయిన కాశ సత్యనారాయణ, బోదబోయిన పురుషోత్తంలకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు పలికారు. వడ్డెబోయిన కాశ సత్యనారాయణ 1990లో ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరి సుమారు 36 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో సేవలందించారు. వరంగల్‌లో కానిస్టేబుల్‌గా సుమారు 25 సంవత్సరాలు, మడికొండలోని పోలీస్ శిక్షణ కేంద్రంలో శిక్షకుడిగా ఏడేళ్లపాటు పనిచేసి పలు బ్యాచ్‌ల సిబ్బందికి శిక్షణ అందించారు. 2015లో హెడ్ కానిస్టేబుల్‌గా, 2020లో ఏఆర్ఎస్ఐగా పదోన్నతి పొందారు. బెల్లంపల్లి అనంతరం ములుగు జిల్లాలో విధులు నిర్వహించారు. ఇటీవల సేవా పతకం కూడా అందుకున్నారు. బోదబోయిన పురుషోత్తం 1990 బ్యాచ్‌లో సివిల్ పోలీస్ కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరారు. ధర్మసాగర్, వరంగల్, హనుమకొండ, పస్రా, మైబాద్, మట్టెవాడ తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. 2012లో హెడ్ కానిస్టేబుల్‌గా, అనంతరం ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. భూపాలపల్లి, ములుగు, వెంకటాపురం, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో సేవలందించారు. 2021లో సేవా పతకం అందుకున్నారు. 2022 నుంచి వాజేడు–వెంకటాపురం ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుదీర్ రామనాథ్ మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందిన సిబ్బంది సేవలను అభినందించారు. వారి అనుభవం, క్రమశిక్షణ, విధి నిబద్ధత పోలీస్ శాఖలోని సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గతంలో వారు చేసిన కృషి, అంకితభావం వల్లే పోలీస్ శాఖ అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించగలిగిందన్నారు.పదవీ విరమణ అనంతరం ఇద్దరూ కుటుంబ సభ్యులతో ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఎస్పీ ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖ తరఫున వారికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ములుగు డీఎస్పీ నలువాల రవీందర్, ములుగు సీఐ దారం సురేష్, ప్రత్యేక విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రతాప్, వెంకటాపురం సీఐ ముత్యం రమేష్, రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్లు తిరుపతి, శ్రీకాంత్, వెంకటాపురం ఎస్ఐ తిరుపతి, ఆర్ఎస్ఐ నిర్మల, ములుగు జిల్లా పోలీస్ సంఘం అధ్యక్షుడు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు ఉప్మా, కిచిడి మిశ్రమాల పంపిణీ

- **ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా పంపిణీ**
- **చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందేలా చర్యలు**



ములుగు జిల్లా/తాడ్వాయి, సెప్టెంబర్30(నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ఆరోగ్య లక్షి పథకంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలకు వంటకు సిద్ధంగా ఉన్న ఉప్మా, కిచిడి మిశ్రమాలను పంపిణీ చేశారు. తాడ్వాయి మండలం కాటాపురంలోని ఎం.ఎం. సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీడీపీఓ ప్రేమలత, సూపర్‌వైజర్ సుమతి, పోషణ అధికారి శ్రావణి పాల్గొని కాటాపురం పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఉపాధ్యాయులకు ఉప్మా, కిచిడి మిశ్రమాల ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాటాపురం సర్పంచ్ దిడ్డి మోహన్‌రావు హాజరయ్యారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నాణ్యమైన పోషకాహారం అందేలా అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాలకుర్తి బాబు, అంగన్వాడీ ఉపాధ్యాయులు సమ్మక్క, సరిత, శ్రీకళతో పాటు పలువురు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గత పాలకులు దోచిన భూములను ఉద్యమకారులకు పంచాలి

- **తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్**
- **అక్రమ భూదందాలపై అన్ని జిల్లాల్లో విచారణ జరపాలి.. దోషులకు శిక్షలు విధించాలి**



హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎందరో త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామని చెప్పి గతంలో అధికారంలో ఉన్న పాలకులు, వారి కుటుంబ సభ్యులు, సమీప బంధువులు అక్రమంగా కూడబెట్టిన ఆస్తులను గుర్తించి స్వాధీనం చేసుకుని తెలంగాణ ఉద్యమకారులకు పంచాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని బాలసముద్రంలో తన నివాసంలో ఉద్యమ నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల కుటుంబ సభ్యులు, బంధువులు వేల కోట్ల రూపాయల విలువైన వందల ఎకరాల భూములను కూడబెట్టుకున్నారని ఆరోపించారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి భారీగా ఆస్తులు కూడబెట్టుకున్నారని, భారీ ఫామ్‌హౌస్‌లు, ప్రహరీలు నిర్మించుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో మంత్రులు, ప్రజాప్రతినిధులు కూడా జిల్లాల్లో ప్రభుత్వ భూములు, పేదల అసైన్డ్ భూములను ఆక్రమించారనే ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఈ వ్యవహారాలపై క్షేత్రస్థాయి నుంచి సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. చిల్లా రాజేంద్ర ప్రసాద్, దారం జనార్ధన్, సాయిని నరేందర్, బొమ్మినేని పాపిరెడ్డి, దొమ్మాటి ప్రవీణ్ మాట్లాడుతూ.. గత పాలకులపై ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న విచారణలు రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా నిర్ణీత కాలంలో పూర్తి చేసి, తప్పు చేసినట్లు తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం విచారణ జరుగుతున్న ప్రాంతాలకే పరిమితం కాకుండా అన్ని జిల్లాల్లో జరిగినట్లు ఆరోపణలు ఉన్న భూదందాలపై దర్యాప్తును విస్తరించాలని డిమాండ్ చేశారు. 2014 నుంచి 2023 మధ్య పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకుల ఆస్తులు భారీగా పెరిగాయనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై సమగ్ర విచారణ అవసరమని అన్నారు. రెవెన్యూ, రిజిస్ట్రేషన్, నీటిపారుదల, రోడ్లు–భవనాలు, విద్యుత్, వైద్య తదితర శాఖల్లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ఆస్తులపై కూడా విచారణ జరపాలని కోరారు. ధరణి పోర్టల్‌ను అడ్డం పెట్టుకుని భూముల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజకీయ నాయకులు, అధికారులపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తులతో కూడిన కమిటీ ద్వారా న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో పాలకులు ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరారు. తెలంగాణ కోసం ఆత్మత్యాగాలు చేసిన 1,560 కుటుంబాలకు గత పాలకులు తగిన న్యాయం చేయలేదని, తొలి దశ, మలిదశ ఉద్యమాల్లో పాల్గొన్న వేలాది మంది ఉద్యమకారులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఉద్యమకారులకు ఒక్క గుంట భూమి కూడా ఇవ్వలేదని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను అధికారికంగా గుర్తించి, గత పాలకులు, వారి అనుచరులు ఆక్రమించినట్లు ఆరోపణలు ఉన్న ప్రభుత్వ, పేదల, అసైన్డ్, వివాదాస్పద, సర్ఫెఖాస్ భూములు, పార్కులపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. ఆక్రమణలు నిజమని తేలితే భూములను స్వాధీనం చేసుకుని తెలంగాణ ఉద్యమకారులకు పంపిణీ చేయడంతో పాటు వారికి తగిన గౌరవం కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ప్రభుత్వాన్ని కోరింది.

కేయూలో ఆర్చరీ జట్ల ఎంపికలు

- **ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో క్రీడాకారుల ప్రతిభకు పరీక్ష**
- **అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు ఎంపికైన జట్లు**



హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): కాకతీయ విశ్వవిద్యాలయంలో బుధవారం ఆర్చరీ జట్ల ఎంపికలు నిర్వహించారు. ఆదిలాబాద్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు చెందిన పురుష, మహిళా క్రీడాకారులు ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో నిర్వహించిన ఎంపికల్లో పాల్గొన్నారు. సుమారు 25 మంది క్రీడాకారులు ఎంపికలకు హాజరయ్యారు. ఎంపికైన కాకతీయ విశ్వవిద్యాలయ ఆర్చరీ జట్లు ఈ విద్యా సంవత్సరంలో డిసెంబర్‌లో అస్సాం రాష్ట్రంలోని తేజస్ విశ్వవిద్యాలయంలో జరగనున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయ ఆర్చరీ పోటీల్లో పాల్గొంటాయని కేయూ క్రీడా మండలి కార్యదర్శి డాక్టర్ టి. శాస్త్రి తెలిపారు. ఎంపికలను కేయూ ఉపకులపతి ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం క్రీడాకారులను అభినందించారు. ఎంపికైన క్రీడాకారులకు కేయూ మైదానంలో 15 రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించి, అఖిల భారత స్థాయి పోటీలకు సిద్ధం చేస్తామని అంతర్ కళాశాల క్రీడల ఇన్‌చార్జి డాక్టర్ ఎస్. కుమార్ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల పీడీ ఆంజనేయులు, పీడీ సుమన్, న్యూ సైన్స్ కళాశాల పీడీ, సీనియర్ శారీరక విద్యా దర్శకుడు పర్వీన్ తదితరులు పాల్గొన్నారు.

దైవ సన్నిధిలో దివ్యమైన సేవలు అందిస్తాం

- **శ్రీ లక్ష్మీనారాయణ ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు వంగల తిరుమలేష్**
- **ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి**



మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దైవ సన్నిధికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని ఆలయ కమిటీ నూతన అధ్యక్షుడు వంగల తిరుమలేష్ అన్నారు. ఇటీవల ఆలయ కమిటీ అధ్యక్షుడిగా నియమితులైన వంగల తిరుమలేష్‌ను హిందుత్వ శ్రేయోభిలాషులు, మంథని విద్యార్థి యువత సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. కార్యక్రమ అధ్యక్షుడు కొండేల మారుతి మాట్లాడుతూ ఆధ్యాత్మికత, సంపదకు నిలయంగా ఉన్న మంథని పట్టణానికి ప్రత్యేకమైన భక్తి, ధార్మిక చరిత్ర ఉందన్నారు. శ్రీ లక్ష్మీనారాయణ దేవాలయం మంథని ధార్మిక స్రవంతిని నిరంతరం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. మంథని ప్రాంతానికి ఉన్న పవిత్రతను కాపాడుతూ, రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రజల సహకారంతో సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం అవుతామని తెలిపారు. నూతన అధ్యక్షుడు వంగల తిరుమలేష్‌ను యువత, విద్యార్థులు, హిందుత్వ శ్రేయోభిలాషులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని ఆకాంక్షించారు.

వేలేరు పీహెచ్‌సీలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- **వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలి..**
- **నాణ్యమైన వైద్య సేవలు అందించాలిహను మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



వేలేరు, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ఎంతో మంది త్యాగాలు, పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జనసేన పార్టీ వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నాయని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. పాలనలో ప్రజాస్వామ్య విలువలను, పట్టభద్రుల హక్కులను పరిరక్షించడంలో రెండు పార్టీలు విఫలమయ్యాయని ఆరోపించారు. పట్టభద్రులు, మేధావులు రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. తనకు అవకాశం కల్పించి ఎమ్మెల్సీగా గెలిపిస్తే పట్టభద్రులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడతానని గడల శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



స్వేరో ఆత్మీయ సమ్మేళనం 66వ డివిజన్ ఇన్‌చార్జిగా పంగ అఖిల్ కుమార్



హసన్‌పర్తి,సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హసన్‌పర్తి మండల కేంద్రంలోని 66వ డివిజన్‌లో స్వేరో ఆత్మీయ సమ్మేళనం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వర్ధన్న పేట నియోజకవర్గ స్వేరో ఆత్మీయ సమ్మేళనం ఇన్‌చార్జి చాతల్ల వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానవంతమైన సమాజ నిర్మాణం కోసం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలు విద్య, సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి గౌరవంగా జీవించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొనే స్వేరో ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు కార్యకర్తలు, సభ్యులు సమన్వయంతో పనిచేయాలని వేణుగోపాల్ పిలుపునిచ్చారు. అనంతరం 66వ డివిజన్ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా పంగ అఖిల్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు స్వేరో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాల బలోపేతానికి కృషి చేయాలని సమావేశంలో సూచించారు.

కేయూ పరిరక్షణే లక్ష్యం.. 48 గంటల నిరసన దీక్ష

- **విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి.. ఎస్ఎల్‌డీసీఈ ఎదుట ఏబీవీపీ ఆందోళన**



హన్మకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హన్మకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి):కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 48 గంటల నిరసన దీక్షకు శ్రీకారం చుట్టారు. బుధవారం ఎస్ఎల్‌డీసీఈ భవనం ఎదుట ప్రారంభమైన ఈ దీక్షలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.యూనివర్సిటీలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. పెంచిన కళాశాల ఫీజుల భారాన్ని తగ్గించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు తిరిగి చెల్లింపు బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.కేయూలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, స్వయం ఆర్థిక కోర్సులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, విద్యార్థినులకు సరిపడా వసతి గృహాలు ఏర్పాటు చేయడంతో పాటు తాగునీరు, గ్రంథాలయం, విద్యుత్ వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని కోరారు.అలాగే యూనివర్సిటీ పరిధిలోని భూములు ఆక్రమణలకు గురికాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, వర్సిటీ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు.విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను అధికారులు, ప్రభుత్వం పట్టించుకోకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేసి రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

బ్యాంకింగ్ సేవల్లో అప్రమత్తత అవసరం

- **కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ ఉదయశ్రీవెంకటాపూర్‌లో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు**



పెద్దపల్లి జిల్లా/మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా): బ్యాంకింగ్, డిజిటల్ లావాదేవీల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ సూచించారు. బుధవారం మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా 'రమేష్ టీం' బృందం బుర్రకథ ప్రదర్శన ద్వారా సైబర్ నేరాలు, ఆర్థిక అంశాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించింది.ఈ సందర్భంగా ఉదయశ్రీ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రజల ఆశలు, భయాలను ఆసరాగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. రుణ యాప్‌లు, లాటరీలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాల పేరుతో వచ్చే సందేశాలను నమ్మవద్దని సూచించారు. పాన్‌కార్డు నవీకరణ, ఆధార్ అనుసంధానం పేరుతో వచ్చే అనుమానాస్పద సందేశాలు, లింకులను తెరవకూడదని స్పష్టం చేశారు.ఒకసారి వినియోగించే సంకేత సంఖ్య, ఏటీఎం రహస్య సంఖ్య, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని కోరారు. అనధికార రుణ యాప్‌ల కోసం గూగుల్‌లో వెతకవద్దని సూచించారు. ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు బ్యాంకులో సమర్పించాలని తెలిపారు.రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా పంట రుణాలతో పాటు పాడి పశువులు, గొర్రెల పెంపకం, ఆయిల్‌పామ్, పాలీహౌస్‌లు, ట్రాక్టర్లు, బంగారు రుణాలు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, వ్యాపారం, విదేశీ విద్య తదితర అవసరాలకు వివిధ రకాల రుణాలు అందిస్తున్నట్లు వివరించారు.సహకార బ్యాంకు డిపాజిట్లపై గరిష్ఠంగా 8 శాతం వరకు వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు. రూ.436తో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, రూ.20తో ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన సౌకర్యాలను పొందాలని సూచించారు.కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ తోట పోచయ్య, ఉపసర్పంచ్ కీర్తి సాయి, ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, ఎఫ్ఎల్‌సీ మోహన్‌రావు, బ్యాంకు సిబ్బంది మహేశ్వరి, సహకార సంఘం సిబ్బంది నారామల్ల విద్యాసాగర్, పైడాకుల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీ ఆదేశాలతో రంగంలోకి పోలీసులు..

కేయూ సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు

- **రహదారులకు అడ్డంగా ఉన్న మండపాలు, ఫ్లెక్సీలు జేసీబీలతో తొలగింపు**





హన్మకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిసి రోజులు గడుస్తున్నా హన్మకొండ నగరంలోని పలు ప్రధాన రహదారులు, కాలనీల్లో వినాయక మండపాలు, వేదికలు తొలగించకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై 'పలు పత్రికల'లో ప్రచురితమైన కథనానికి పోలీసు యంత్రాంగం స్పందించింది. వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగి మండపాల తొలగింపు చర్యలు చేపట్టారు.నవరాత్రి ఉత్సవాలు ముగిసిన తర్వాత కూడా మండపాలు రహదారులపై అలాగే ఉండటంతో వాహనాల రాకపోకలకు ఆటంకం ఏర్పడటంతో పాటు స్థానికులు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సెప్టెంబర్ 27న 'హన్మకొండలో ఇంకా తొలగించని గణేశ్ ఉత్సవ మండపాలు' అనే కథనం 'తో కథనాన్ని సీరియస్‌గా పరిగణించిన పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ క్షేత్రస్థాయి అధికారులను అప్రమత్తం చేసి, ప్రజలకు ఇబ్బంది కలుగుతున్న మండపాలను త్వరితగతిన తొలగించాలని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం కేయూ సీఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. హన్మకొండ పరిధిలోని రేణుక ఎల్లమ్మ కాలనీతో పాటు పలు ప్రాంతాల్లో రహదారులకు అడ్డంగా ఉన్న వినాయక మండపాలు, ఫ్లెక్సీలు, ఇతర నిర్మాణాలను పురపాలక అధికారులతో సమన్వయం చేసుకుంటూ జేసీబీల సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ.. ఉత్సవాలు ముగిసిన వెంటనే నిర్వాహకులే స్వచ్ఛందంగా మండపాలను తొలగించి రహదారులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మండపాలను అలాగే వదిలి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యపై వెంటనే స్పందించి మండపాల తొలగింపునకు చర్యలు చేపట్టిన పోలీసు అధికారులకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

మైత్రి ఆటో యూనియన్ ఎన్నికలు నేడు

- **గుర్రం గుర్తుపై గడిపెల్లి శ్రీనివాస్ పోటీ.. డ్రైవర్ల సమస్యల పరిష్కారమే ప్రధాన అజెండా**



పెద్దపల్లి జిల్లా / మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి); పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పాత్రికేయుల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.హైదరాబాద్‌లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు మంగళవారం మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. క్లబ్ అధ్యక్షుడు కోడారి మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి మహావాది సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు పాత్రికేయుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన మంత్రి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంథని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని పాత్రికేయులను అడిగి తెలుసుకున్నారు. ప్రాంతీయ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ప్రభుత్వానికి తమ సలహాలు, సూచనలు అందించాలని కోరారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుందని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు అక్కల నారాయణ, సభ్యులు ఎగోలపు సంతోష్ గౌడ్, మాదేశి శ్రావణ్ కుమార్, కాశీపేట శ్రీకాంత్, ఎండీ సుభాన్, మంథని లక్ష్మణ్‌తో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.

సేవా సంకల్పంలో భాగంగా జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్ సందర్శన

- **విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఓబీసీ మోర్చా నాయకులు**





వరంగల్, సెప్టెంబర్ 30(నిత్యం నిఘా ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలన 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప కార్యక్రమాల్లో భాగంగా ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం వరంగల్‌లోని జ్యోతిరావు పూలే గురుకుల హాస్టల్‌ను సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు గంధ మల్ల ఆనంద్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకుడు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని హాస్టల్‌లోని ఉపాధ్యాయులు, విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల విద్య, వసతి సౌకర్యాలతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని నాయకులు ఆకాంక్షించారు. విద్యార్థులకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపారు. సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులు, యువతకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందగట్ల మల్లికార్జున్, రాష్ట్ర నాయకుడు బైరి మురళీకృష్ణ, జిల్లా అధ్యక్షుడు కూచన క్రాంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నే రవీందర్, బైరి నాగరాజు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గుర్తురతండాలో కొత్త డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ



ములుగు జిల్లా/మల్లంపల్లి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా మల్లంపల్లి మండలం గుర్తురతండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా మంజూరైన డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరు చేసిన నూతన డిజిటల్ రేషన్ కార్డులను గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. సర్పంచ్ బానోత్ రాజు నాయక్ లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డిజిటల్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ సరుకులతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు పొందని కుటుంబాలు సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు.గ్రామస్థాయిలో ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలయ్యేలా ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు సహకరించాలని పలువురు కోరారు. కొత్త డిజిటల్ రేషన్ కార్డులు అందడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు అమర్సింగ్, విజిలెన్స్ కమిటీ సభ్యుడు రాము నాయక్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు జోషి, మాజీ సర్పంచ్ నాజీరోద్దీన్, సీనియర్ నాయకులు ఇందల్, వీరన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదును విజయవంతం చేయాలి

- **పార్టీ శ్రేణులకు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు**



హన్మకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ నాయకుడు దాస్యం వినయ్ భాస్కర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వడ్డేపల్లిలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించేలా పార్టీ నాయకులు, ప్రతినిధులు చురుగ్గా పనిచేయాలని సూచించారు. ప్రతి ఇంటిని సందర్శించి పట్టభద్రులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించాలని, నమోదు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని సూచించారు.వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం తాజాగా రూపొందిస్తోంది. అర్హులైన పట్టభద్రులు ఫారం–18 ద్వారా కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణకు నవంబర్ 6, 2026 చివరి తేదీగా నిర్ణయించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నియోజకవర్గ పరిధిలోని వివిధ స్థాయిల ప్రతినిధులు పాల్గొన్నారు.

అన్నారంలో బతుకమ్మ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ

- **చెరువు కట్టపై దర్గా సమీపంలో విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాట్లు**



పర్వతగిరి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని చెరువు కట్టపై దర్గా సమీపంలో బతుకమ్మ విగ్రహ ప్రతిష్ఠకు ఏర్పాటు చేసిన స్థలంలో బుధవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ గాడిపెల్లి మహేందర్ మాట్లాడుతూ బతుకమ్మ విగ్రహ ప్రతిష్ఠ గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవడంలో ముఖ్యమైన అడుగు అన్నారు. కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. విగ్రహ ప్రతిష్ఠ గ్రామ ఐక్యత, సమైక్యతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.వరంగల్ మార్కెట్ డైరెక్టర్ గొడుగు బిక్షపతి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ఇటువంటి కార్యక్రమాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొడుగు ఏకాంత సారయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి నిమ్మల రాజు, బీజేపీ నాయకులు, రిపోర్టర్ గొల్లపల్లి సంతోష్ కుమార్, విద్యుత్ ఉద్యోగి పెండ్యాల దయాకర్, వార్డు సభ్యులు రాపోలు అనిత రవీందర్, ముంజంపల్లి నాగరాజు, గాడిపెల్లి రాజబాబు, బత్తిన జలంధర్, కొండేటి కొమరమ్మ రామచందర్, కారోబార్ గుండ యాకయ్య, వాటర్‌మెన్ రామచందర్, తంగళ్లపల్లి రవీంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు



పెద్దపల్లి జిల్లా/మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): మంథని మండలంలోని భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీజారెడ్డి, మండల విద్యాధికారి లక్షి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక రంగాల్లోనూ ప్రోత్సహించాలని అన్నారు. ఇతర విద్యార్థులతో సమానంగా వారికి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే దివ్యాంగ విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇలాంటి క్రీడా పోటీలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.అనంతరం వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విలీన విద్యా ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, సౌజన్య, సంబంధిత సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తేనే గుర్తింపు

- **దామోదరస్వామి సేవలు మరువలేనివి: ఐటీడీఏ పీఓ**
- **లెనిన్ వత్సల్ టొప్పోఏపీఓ దామోదరస్వామికి ఘన సన్మానం**



ఏటూరునాగారం, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రభుత్వ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఐటీడీఏ పీఓ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. ఏపీఓ దామోదరస్వామి గిరిజనుల కోసం అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.బుధవారం ఏటూరునాగారం మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయంలో ఏపీఓ దామోదరస్వామి పదవీ విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దామోదరస్వామి, ఆయన భార్య పద్మ దంపతులను పీఓతో పాటు అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా లెనిన్ వత్సల్ టొప్పో మాట్లాడుతూ దామోదరస్వామి 38 సంవత్సరాల పాటు ఏటూరునాగారం ప్రాంతంలో విధులు నిర్వహిస్తూ గిరిజనుల కోసం విశేష సేవలు అందించారని తెలిపారు. 1988 నుంచి వివిధ ప్రాంతాల్లోని ఐటీడీఏల్లో విధులు నిర్వహించి, ఉద్యోగ ప్రస్థానం ప్రారంభమైన ప్రాంతంలోనే పదవీ విరమణ పొందడం విశేషమన్నారు.కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమాలను బాధ్యతగా స్వీకరించి, ముందుండి నిర్వహించేవారని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం దామోదరస్వామి దంపతులు కుటుంబంతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. గిరిజనుల కోసం ఆయన సేవలు భవిష్యత్తులోనూ కొనసాగాలని కోరారు. ఐటీడీఏ ద్వారా అవసరమైన సహకారం అందించేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు.కార్యక్రమంలో ఉట్నూరు ఏపీఓ వసంతరావు, డీటీడీవోలు దేశిరాం, నాగసాగర్, మేనేజర్ శ్రీనివాస్, ఐటీడీఏ డీడీ జనార్ధన్, ఈఈ ప్రవీణ, జిల్లా సంక్షేమ అధికారిణి ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాలకు నిరంతర విద్యుత్ సరఫరా

- **మంథనిలో ముందస్తు ఏర్పాట్లు చేయాలి: టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి**



పెద్దపల్లి జిల్లా/మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): గోదావరి పుష్కరాలు–2027ను దృష్టిలో ఉంచుకుని పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు విద్యుత్ అంతరాయం లేకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మంథని లోని గోదావరి పుష్కర ఘాట్‌ను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పుష్కరాల సమయంలో భక్తులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అవసరమైన మౌలిక వసతులను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ఘాట్ పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితి, మౌలిక వసతులపై అధికారులతో సమీక్షించారు.అనంతరం దుబ్బపల్లిలో ఇటీవల ప్రారంభించిన ఎస్‌హెచ్‌జీ సౌర విద్యుత్ కేంద్రాన్ని సీఎండీ పరిశీలించారు. విద్యుత్ ఉత్పత్తి, కేంద్రం పనితీరు, విద్యుత్ గ్రిడ్ అనుసంధానం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని మరింత పెంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కేంద్రం నిర్వహణలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో పెద్దపల్లి ఎస్ఈ (ఆపరేషన్స్) వడ్లకొండ గంగాధర్, మంథని డీఈ ప్రభాకర్, ఏడీఈ, ఏఈ తదితర అధికారులు పాల్గొన్నారు.

నలుగురు పోలీసు ఎస్ఐలకు ఘన వీడ్కోలు

- **వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో పదవీ విరమణ కార్యక్రమం**



వరంగల్, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన నలుగురు పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్లకు పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఆధ్వర్యంలో ఘన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పదవీ విరమణ చేసిన అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు.పదవీ విరమణ పొందిన వారిలో సబ్‌ఇన్స్పెక్టర్లు ఎం. లక్ష్మీనారాయణ, పి. కొమురయ్య, సి.హెచ్. పర్శురాములు, బి. రమేష్ ఉన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఒత్తిడితో కూడిన విధులను సమర్థవంతంగా నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యంతో పదవీ విరమణ చేయడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సహజ ప్రక్రియ అని, పోలీస్ శాఖకు వారు అందించిన సేవలు గౌరవనీయమైనవని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా సమయం గడుపుతూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ చేసిన అధికారులు, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, వారి పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరారు.కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) ఆర్. ప్రభాకర్ రావు, అదనపు డీసీపీ (ఏఆర్) సురేష్, ఏసీపీ (పరిపాలన–ఏఆర్) ఎస్. సురేంద్ర, ఆర్ఐ సతీష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. కర్ణాకర్, పోలీస్ సిబ్బంది, పదవీ విరమణ చేసిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా కేంద్రంలో పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలి

- మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల భాస్కర్ గౌడ్ డిమాండ్



ములుగు జిల్లా , సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ములుగు జిల్లా కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు పైడిమల్ల భాస్కర్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణలో సామాజిక సమానత్వం, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్రను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జిల్లా కేంద్రంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆయనకు సముచిత గౌరవం కల్పించినట్లు అవుతుందని పేర్కొన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడలి లేదా ప్రజలకు అందుబాటులో ఉండే అనువైన ప్రభుత్వ స్థలాన్ని గుర్తించి విగ్రహ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కోరారు.పాపన్న గౌడ్ ఒక సామాజిక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన చారిత్రక వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉందని భాస్కర్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన జీవితం, పోరాటం, ప్రజా సంక్షేమం కోసం చేసిన కృషి యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు.విగ్రహ ఏర్పాటుకు అవసరమైన స్థలం కేటాయింపు, అనుమతులు తదితర ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు కోరారు. ఈ డిమాండ్ సాధన కోసం గౌడ సంఘాలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు, యువత కలిసి ముందుకు రావాలని పైడిమల్ల భాస్కర్ గౌడ్ పిలుపునిచ్చారు.

వేయి స్తంభాల గుడిలో శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

- భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి



హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండలోని ప్రముఖ శైవక్షేత్రం వేయి స్తంభాల గుడి రుద్రేశ్వరాలయంలో నిర్వహించనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు నాయిని రాజేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. అమ్మవారి పూజా వేదిక, అలంకరణలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై నిర్వాహకులు, అధికారులతో ఆయన చర్చించారు.ప్రతి సంవత్సరం అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది కూడా పూజా కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగా పరిశీలించినట్లు తెలిపారు. కేంద్ర పురావస్తు శాఖ ఆధీనంలో ఆలయం ఉండటంతో ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, పూజా కార్యక్రమాలకు అవసరమైన అనుమతులు, ఇతర అంశాలపై పురావస్తు శాఖ అధికారులతో చర్చించారు.శరన్నవరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో పూజా కార్యక్రమాలు జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు, నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌రావు, తోట పవన్, శ్రీకర్, రవీందర్‌రెడ్డి, కుమార్‌యాదవ్, రాజు, సతీష్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

బొడ్డెమ్మతో పండుగ సందడి షురూ

- గురువారం నేటి నుంచి తెలంగాణ పల్లెల్లో సంప్రదాయ వేడుకలు.. అక్టోబర్ 9న బొడ్డెమ్మ నిమజ్జనం



పెద్దపల్లి జిల్లా/మంథని, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బొడ్డెమ్మ ఉత్సవాలు గురువారం నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. బతుకమ్మ సంబరాలకు నాంది పలికే ఈ వేడుకలతో పల్లెలు, పట్టణాల్లో పండుగ వాతావరణం నెలకొననుంది.బొడ్డెమ్మ ఉత్సవాల్లో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో మహిళలు, బాలికలు బొడ్డెమ్మను అందంగా అలంకరించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించనున్నారు. సాయంత్రం వేళల్లో బొడ్డెమ్మ చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేయనున్నారు. చిన్నారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనే ఈ వేడుకలు తెలంగాణ పల్లె సంస్కృతిని ప్రతిబింబించనున్నాయి.అక్టోబర్ 9న బొడ్డెమ్మ నిమజ్జనంతో ఉత్సవాలు ముగియనున్నాయి. అనంతరం అక్టోబర్ 10 నుంచి తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. దీంతో వరుస పండుగలతో తెలంగాణ వ్యాప్తంగా సందడి నెలకొననుంది.

గురుకుల పాఠశాలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలి
- సమయపట్టిక ప్రకారం పాఠ్యాంశాలు పూర్తి చేయాలి: కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి



వేలేరు, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన వసతులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. బుధవారం వేలేరు మండల కేంద్రంలోని రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతో మాట్లాడి ఉదయం అల్పాహారంగా ఏమి అందించారని, వంటకాల నాణ్యత ఎలా ఉందని, ఉపాధ్యాయులు సమయానికి విధులకు హాజరవుతున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల, కళాశాలలోని తరగతి గదులు, డార్మిటరీలను పరిశీలించారు. విద్యార్థులకు సరిపడా విద్యుత్ పంకాలు ఉన్నాయా, దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. డార్మిటరీలు, మరుగుదొడ్లను ప్రతిరోజూ శుభ్రం చేస్తున్నారా అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా, సమయపట్టిక ప్రకారం తరగతులు నిర్వహిస్తున్నారా అనే విషయాలను కలెక్టర్ పరిశీలించారు. వంటగదిని సందర్శించి వంటకు ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమయపట్టిక ప్రకారం అన్ని తరగతుల పాఠ్యాంశాలను ఉపాధ్యాయులు పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా డార్మిటరీ గదులకు దోమల నివారణ వలలతో కూడిన తలుపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పాఠశాలలో వసతులను మెరుగుపరిచి విద్యార్థులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలన్నారు. విద్యార్థులకు నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, ఇతర ఆహార పదార్థాలు అందించాలని సూచించారు. కూరగాయలు, నిత్యావసర సరుకులు తాజాగా, నాణ్యతతో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా గ్రామ సర్పంచ్ యాదగిరి, తహసీల్దార్ కోమీ, వైస్ ప్రిన్సిపాల్ సజన, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

భూ రీ-సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- నిర్దేశిత పనులను సకాలంలో పూర్తి చేయాలి: కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు



ములుగు జిల్లా , సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా భూ రీ–సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. నిర్దేశిత పనులను బాధ్యతాయుతంగా, సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సీహెచ్. మహేందర్‌జీతో కలిసి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లతో భూ రీ–సర్వేపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ–సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.క్షేత్రస్థాయిలో సర్వే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తూ భూముల కొలతలు, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. భూభారతి, సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పరిశీలించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా అందించాలని, భూ సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలిపారు.సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జలసిరి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలి

- అక్టోబర్ 2న గ్రామసభలు నిర్వహించి పనులకు తీర్మానాలు చేయాలి



పర్వతగిరి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): జలసిరి కార్యక్రమం అమలులో భాగంగా చేపడుతున్న నీటి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు పనులను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను, సర్పంచులను ఆదేశించారు. జలసిరి కార్యక్రమం అమలుపై బుధవారం రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వీడియో సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ సందర్భంగా చెరువులు, కుంటలు, వ్యవసాయ కుంటలు, ఇతర నీటి వనరుల అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. గ్రామీణ ప్రాంతాల్లో వర్షపు నీటిని సమర్థవంతంగా ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, గ్రామాల వారీగా అవసరమైన నీటి సంరక్షణ పనులను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు.పనుల నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అక్టోబర్ 2న అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి, వి.బి.జీ.–రామ్–జీ పథకం కింద గుర్తించిన పనులకు సంబంధించి తీర్మానాలు చేయాలని కోరారు.వీడియో సమావేశంలో పర్వతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శంకర్‌నాయక్, అదనపు కార్యక్రమ అధికారి, విస్తరణ అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుల పరామర్శ

- రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ జాజ విజయ–చంద్రం



ములుగు జిల్లా/తాడ్వాయి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): తాడ్వాయి మండలం ఆశన్నగూడెం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన కల్తీ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాజ విజయ–చంద్రం మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలి కుటుంబానికి పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భాషని అశోక్, కుల పెద్ద మెస్సు శ్రీను, వార్డు సభ్యుడు ఈసం సమ్మయ్య, యువజన నాయకులు కల్తీ సందీప్, ఈసం సునీల్, మెస్సు ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు దామ రోశయ్య, మంకిడి రవి, ఈసం పాపయ్య, దూలయ్య, మెస్సు నరేష్, సత్యం, రామయ్య, కల్తీ నారాయణ, సమ్మయ్య, చిరంజీవి, నరసింహారావు, ఎలగొండ నారాయణ, పగడయ్య, రామకృష్ణ, సుగుణ, అనిత, పద్మ, పార్వతి, రంగారావు, దిలీప్, సిద్దు, శ్రీకాంత్, రత్తమ్మ, నువ్వుశెట్టి వెంకన్న, దాయ మధు తదితరులు పాల్గొన్నారు.

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

పూర్వ డీపీఆర్ఓ అయూబ్‌ఖాన్‌పై విచారణకు ఆదేశం

- విచారణ అధికారిగా డీఆర్ఓ శ్రీనివాస్
- అక్రిడిటేషన్ కార్డుల జారీలో అవకతవకల ఆరోపణలు



హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండ జిల్లా సమాచార, ప్రజా సంబంధాల శాఖలో పూర్వ జిల్లా ప్రజా సంబంధాల అధికారిగా పనిచేసిన అయూబ్‌ఖాన్‌పై వచ్చిన ఆరోపణలపై విచారణకు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశించారు. ప్రస్తుతం ఆయన వరంగల్ నగరపాలక సంస్థలో ప్రజా సంబంధాల అధికారిగా పనిచేస్తున్నారు. విచారణ అధికారిగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌ను కలెక్టర్ నియమించారు. 2026–2028 సంవత్సరాలకు సంబంధించి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మంగళవారం కలెక్టర్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పది మందితో కూడిన అక్రిడిటేషన్ కమిటీ రెండు దఫాలుగా సమావేశమై జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి, అర్హులను గుర్తించడంతో పాటు అర్హత లేని దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచుతూ తీర్మానాలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కమిటీ సిఫారసులను పక్కనపెట్టి, తమకు సమాచారం లేకుండా కొన్ని అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేశారని సభ్యులు ఆరోపించారు. రాజకీయ పార్టీల నాయకుల వద్ద పనిచేసేవారు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు కూడా కార్డులు జారీ చేసినట్లు ఫిర్యాదులో ఆరోపించారు. అలాగే అయూబ్‌ఖాన్ సమక్షంలో జరిగిన రెండు అక్రిడిటేషన్ కమిటీ సమావేశాలకు సంబంధించిన తుది జాబితాలను కమిటీ సభ్యులకు అందించలేదని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ స్పందించి విచారణకు ఆదేశిస్తూ డీఆర్ఓ శ్రీనివాస్‌ను విచారణ అధికారిగా నియమించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. విచారణ అనంతరం వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. గత జాబితాలో ఉన్న అనర్హులను తొలగించి, అర్హత కలిగిన పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ఫిర్యాదుపై సంతకం చేసిన వారిలో గాడిపల్లి మధు, బీఆర్ లెనిన్, గడ్డం కేశవ మూర్తి, మస్కపురి సుధాకర్, కంకణాల సంతోష్, బొల్ల అమర్, గోకారపు శ్యామ్, వల్లాల జగన్, ఎన్.బుచ్చిరెడ్డి, నయీమ్ ఉన్నారు.

మూడు రోజుల్లో 109.62 కి.మీ సైక్లింగ్

- వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు పతకం, ఈ-సర్టిఫికెట్
- విధులతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ.. నేటితరానికి స్ఫూర్తిగా గంగాధరి రమేష్



హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): విధి నిర్వహణతో పాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ గంగాధరి రమేష్ సైక్లింగ్‌లో ప్రతిభ చాటారు. ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైక్లింగ్ పోటీలో 100 కిలోమీటర్ల లక్ష్యాన్ని అధిగమించి మొత్తం 109.62 కిలోమీటర్లు సైక్లింగ్ పూర్తి చేశారు. ఈ నెల 15 నుంచి 21వ తేదీ వరకు ఏజె ఫెడల్స్–2026 ఆధ్వర్యంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీలో రమేష్ పాల్గొన్నారు. విధులు ముగిసిన అనంతరం లభించే విశ్రాంతి సమయంలో సైక్లింగ్ చేస్తూ కేవలం మూడు రోజుల్లోనే 109.62 కిలోమీటర్ల దూరాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు.

విధులతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ

ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూనే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సైక్లింగ్ చేయడం రమేష్ ప్రత్యేకతగా నిలిచింది. ఉద్యోగ బాధ్యతలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఖాళీ సమయంలో వ్యాయామానికి సమయం కేటాయించడం ద్వారా పోలీసు సిబ్బందితో పాటు యువతకు ఆరోగ్యంపై అవగాహన కల్పించేలా ఆయన నిలిచారు.

పతకం, ఈ-సర్టిఫికెట్ అందజేత

ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 29న నిర్వహించిన కార్యక్రమంలో గంగాధరి రమేష్‌కు పతకంతో పాటు ఈ-సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. విధి నిర్వహణ అనంతరం సైక్లింగ్‌లో పాల్గొని నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించడం



అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. విధులకు ఎలాంటి అంతరాయం కలగకుండా సైక్లింగ్ పోటీలో పాల్గొని 100 కిలోమీటర్ల లక్ష్యాన్ని అధిగమించడం సంతృప్తినిచ్చిందన్నారు. సైక్లింగ్ వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలని సూచించారు.

900 మంది విద్యార్థులకు కనీస సదుపాయాలు కరువు

- ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో టాయిలెట్లు, తాగునీరు, బెంచీలు లేవంటూ విద్యార్థుల ధర్నా

హనుమకొండ, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్యా జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డీఎస్ఏ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అశోక జంక్షన్‌లో విద్యార్థులతో భారీ ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా డీఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ కళాశాలలో సుమారు 900 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నప్పటికీ కనీస మౌలిక సదుపాయాలు అందుబాటులో లేవని ఆరోపించారు. తాగునీరు, మరుగుదొడ్లు, బెంచీలు వంటి కనీస వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.2023లోనే కళాశాలకు మరుగుదొడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరయ్యాయని, అయితే ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడు లేకపోవడంతో ఆంగ్ల పాఠాలు సక్రమంగా జరగడం లేదని, కొన్ని వృత్తివిద్యా కోర్సులకు సరిపడా అధ్యాపకులు లేకపోవడంతో ఆయా కోర్సుల నిర్వహణపై ప్రభావం పడే పరిస్థితి ఉందని అన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కళాశాల సమస్యలపై జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి పలుమార్లు విన్నవించినా పరిష్కారం లభించలేదని డీఎస్ఏ నాయకులు ఆరోపించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి కళాశాలలో మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.సమస్యలను పరిష్కరించకపోతే డీఎస్ఏ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఉప్పుల శివ హెచ్చరించారు.కార్యక్రమంలో డీఎస్ఏ జిల్లా నాయకులు చందన, శ్వేత, కమల్, వెంకటేశ్, గోవర్ధన్, సంపత్, రాజుకుమార్, కౌశిక్, జాషువా, రక్షిత్‌తో పాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





వీబీ-జీ రామ్-జీపై అధికారుల కసరత్తు

- మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం..
  ప్రజాప్రతినిధులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం



వరంగల్/వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): వీబీ–జీ రామ్–జీ కార్యక్రమం అమలుపై ప్రజాప్రతినిధులు, అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించేందుకు వర్ధన్నపేట మండలంలో బుధవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పథకం అమలు విధానం, నిబంధనలు, క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిర్వహించాల్సిన బాధ్యతలపై వివరించారు.గ్రామీణ ప్రాంతాల్లో కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రజలకు పథకం ప్రయోజనాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులు తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, అదనపు కార్యక్రమ అధికారి, విస్తరణ అధికారులు, మండలస్థాయి అధికారులు, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 100 శాతం ప్రవేశాలు



వరంగల్/వర్ధన్నపేట, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 100 శాతం ప్రవేశాలతో ప్రత్యేక గుర్తింపు సాధించింది. కళాశాలలో ఉన్న మొత్తం 240 సీట్లకు 240 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోచయ్యతో పాటు అధ్యాపక బృందాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జాక్ చైర్మన్ కడారు సురేందర్‌రెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా కడారు సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా సంస్థలు ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించి, మరింత మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.240కి 240 సీట్లు భర్తీ కావడం అభినందనీయమని, అయితే విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడమే అసలు బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై సమగ్ర మార్గదర్శకత్వం అందించాలని అధ్యాపకులకు సూచించారు.కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం ద్వారా సమకూర్చేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వంద శాతం ప్రవేశాలు సాధించడం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోచయ్య, అధ్యాపక బృందం సమష్టి కృషికి నిదర్శనమని ప్రశంసించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం కోసం జాక్ చైర్మన్‌గా తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు.కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల జాక్ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ జి. శ్రీనివాస్, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ బాధ్యులు ప్రొఫెసర్ మల్లేశం, కాకతీయ విశ్వవిద్యాలయ సమన్వయకర్త డాక్టర్ డి. రామకృష్ణారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం. రవికుమార్, డాక్టర్ వెంకన్న, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ భగీరథ, డాక్టర్ మూర్తి, మహబూబాబాద్ జిల్లా బాధ్యులు డాక్టర్ శాంతి, డాక్టర్ పార్వతి, డాక్టర్ సుజాత, వర్ధన్నపేట కళాశాల అధ్యాపకులు, సంఘ నాయకులు డాక్టర్ సి.హెచ్. రాజు, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ స్నేహతారెడ్డి, డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్, డాక్టర్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Bura Nagesh Goud, on behalf of Amulya Publications & Printers Graphics, Editor:- Bura Nagesh Goud, is responsible for news selection under PRB act prgi.gov.in RNI. TGTEL/25/A1665, # 5-11-1014/A, Naim Nagar, Hanamkonda, Warangal, Telangana, India - 506009, Cell : 9441974025, 9440170543 Email:nityamnigha.acs@gmail.com

నిత్యం నిఘా
తెలుగు దినపత్రిక

సీఎం వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ఆందోళన



జనగామ జిల్లా/పాలకుర్తి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): ప్రధాని నరేంద్ర మోదీతో పాటు హిందూ దేవతలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలకు నిరసనగా పాలకుర్తి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆందోళన నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మారం రవికుమార్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనానికి బీజేపీ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకు న్నారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు పాకనాటి దామోదర్‌రెడ్డి, దొంగరి మహేందర్ మాట్లాడుతూ దేశ ప్రధానిపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదని అన్నారు. కోట్లాది మంది హిందువులు ఆరాధించే శ్రీరాముడు, పరమశివుడు వంటి దేవతలను రాజకీయ వ్యాఖ్యల్లో ప్రస్తా వించడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని ఆరోపిం చారు.ప్రజాస్వామ్యంలో రాజకీయ భేదాభిప్రాయాలకు స్థానం ఉందని, అయితే మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన అంశాలను రాజకీయ వ్యాఖ్యలకు వేదికగా మార్చడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చేసే ప్రతి వ్యాఖ్యకు బాధ్యత ఉంటుందని, ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ సంయమనం పాటించాలని సూచించారు.ముఖ్యమంత్రి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్ర మంలో బీజేపీ జిల్లా నాయకులు సుంకరనేని కోటేశ్వర్, మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, వాసు యాదవ్, మండల ఉపాధ్యక్షుడు పబ్బ సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, దేవరాజు, బొచ్చు సురేష్ యాదవ్, కడుదుల నిరంజన్, ఇలవెల్లి యాకయ్య, శ్రీనివాసచారి, బెల్లంకొండ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



నిత్యంనిఘా, మంథని, సెప్టెంబర్ 30 : మంథని గోదావరి పుష్కరాలు–2027 నేపథ్యంలో మంథని సెక్షన్ పరిధిలోని గోదావరి నది పుష్కర ఘాట్‌ను టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పుష్కర ఘాట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టంగా సిద్ధం చేయాలని అధి కారులకు సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా పరిస్థితి, అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో సీఎండీ సమీక్షించారు. పుష్కరాల సమయంలో భక్తులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అలాగే దుబ్బపల్లి ఇటీవల ఛార్జ్ చేసిన ఎస్‌హెచ్‌జీ సోలార్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో సీఎండీ పరిశీలించారు.ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, గ్రిడ్‌కు అనుసంధానం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.సోలార్ ప్లాంట్ నిర్వహణలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ప్లాంట్‌ను సమ ర్థవంతంగా నిర్వహించాలని సీఎండీ సూచించారు.ఈ పరిశీలనలో ఎస్ఈ ఆపరేషన్స్ పెద్దపల్లి వడ్లకొండ గంగాధర్, డీఈ ఆపరేషన్స్ మంథని, ఏఈడీ ఆపరేషన్స్ మంథని, ఏఈ,ఆపరేషన్స్ మంథని , పలు శాఖల అధి కారులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణపురం మత్స్య సహకార సంఘం అధ్యక్షుడిగా యాట అశోక్

● ఉపాధ్యక్షుడిగా పందినేని శ్రవణ్ ఏకగ్రీవ ఎన్నిక





జనగామ జిల్లా/పాలకుర్తి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): పాలకుర్తి మండలం లక్ష్మీనారాయణపురం గ్రామ మత్స్య సహకార సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. సంఘం అధ్యక్షుడిగా యాట అశోక్, ఉపాధ్యక్షుడిగా పందినేని శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు యాట అశోక్, ఉపాధ్యక్షుడు పందినేని శ్రవణ్ మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమం, ముదిరాజ్ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. సంఘం సభ్యులకు ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, సంఘం అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్ప గించిన లక్ష్మీనారాయణపురం గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యులు, పెద్దలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.మత్స్య సహకార సంఘం కార్యదర్శిగా పందినేని సోమన్న, సభ్యులుగా ముత్యాల మారయ్య, యాట నరేష్, బిక్షపతి, యాకన్న రాములు, అనిల్ ఎన్ని కయ్యారు.

పర్వతగిరిలో కంది పప్పు మిల్లు ఏర్పాటుకు స్థల పరిశీలన

● అంగన్‌వాడీ కేంద్రాల్లో పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం



పర్వతగిరి, సెప్టెంబర్ 30 (నిత్యం నిఘా ప్రతినిధి): మహిళా సంఘాల ఆధ్వర్యంలో కంది, ఇతర పప్పు దినుసుల మిల్లు ఏర్పాటు చేసి స్థానికంగా పండించే పంటలకు విలువ జోడించ డంతో పాటు మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు కల్పిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. బుధవారం పర్వతగిరి మండలంలోని కొంకపాక, పర్వతగిరి మార్కెట్ యార్డులను క్షేత్రస్థాయి అధికా రులతో కలిసి ఆమె సందర్శించారు. మహిళా సంఘాల సభ్యులతో కలిసి సేంద్రియ పప్పు దినుసులు, చిరుధాన్యాల ప్రాసెసింగ్ మిల్లు, అరటి, మోదుగు ఆకులతో విస్తర్లు, టిఫిన్ ప్లేట్లు తదితర ఉత్పత్తుల తయారీకి అనువైన స్థలాలను పరిశీలిం చారు. కంది, ఇతర పప్పు దినుసుల మిల్లు ఏర్పాటుకు అవసర మైన స్థలం, మౌలిక వసతులు, మహిళా సంఘాల భవనం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మిల్లు ఏర్పాటు ద్వారా మహిళా సంఘాల సభ్యులకు కలిగే ఉపాధి, ఆదాయ అవకాశాలపై అధికారులతో చర్చించారు. అనంతరం పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్, ఉట్టి తండా అంగన్‌వాడీ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో పరిశుభ్రత సక్రమంగా పాటించకపోవడంపై సంబంధిత అంగన్‌వాడీ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నారులకు తప్పనిసరిగా యూనిఫాం ఉండేలా చూడాలని, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందిం చాలని ఆదేశించారు. కేంద్రాల్లో పరిశుభ్రతను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆయాలకు సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవ డంపై కూడా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు, కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయని సూపర్‌వైజర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని ఆదేశించారు.ఉట్టి తండాలో బుద్ధిమాంద్యం ఉన్న చిన్నారులను



పలకరించిన కలెక్టర్, వారికి అవసరమైన సేవలు అందేలా భవిత కేంద్రాలకు పంపించాలని జిల్లా సంక్షేమ అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ, జిల్లా సంక్షేమ అధికారి నాగమణి, పర్వతగిరి తహ సీల్దార్ వెంకటస్వామి, మండల అభివృద్ధి అధికారి తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్జాల్‌లో ఘనంగా నూతన గృహ భూమి పూజ

● మాజీ ఎంపీపీసీఎల్ శ్రీనివాస్ యాదవ్, వానరాశి వెంకటేష్



నిత్యంనిఘా, తలకొండపల్లి, సెప్టెంబర్ 30 మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో నూతన గృహ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఆర్థిక సహ కారంతో స్థానిక లబ్ధిదారులు పుల్జాల కృష్ణవేణి – కృష్ణయ్య దంపతుల నూతన ఇంటి నిర్మాణానికి భూమి పూజ నిర్వ హించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ తనయుడు వానరాసి వెంకటేష్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గృహ నిర్మాణం ఎలాంటి అడ్డంకులు లేకుండా,త్వరగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.బాధితు లకు ఇల్లు త్వరగా నిర్మించుకునేలా అందరం కలిసికట్టుగా సహాయ సహా కారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు శివ విజయ్ కుమార్, రంగారెడ్డి జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ముజిబూర్ రెహమాన్, విష్ణువ ర్ధన్ యాదవ్, వార్డు సభ్యులు శేఖర్ యాదవ్, దూల్ల శ్రీశైలం, పుల్జాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.